


# మనం

## మెదక్ | సంగారెడ్డి సిద్దిపేట

గురువారం | 7 | మే | 2026 | పేజీలు 7 | www.manamepaper.com


## వైద్య, ఆరోగ్యశాఖలో 18 వేల

# ఉద్యోగాల భర్తీ

### అతి త్వరలో మల్టీపర్పస్ ఏఎన్ఎం లు, నర్సింగ్ ఆఫీసర్ల ఫలితాలు

**విద్యా, వైద్య, మహిళా సాధికారతకు ప్రాధాన్యం**

**బాలసదనాలను ప్రభుత్వ, సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి**

**వికలాంగులకు స్కూటీలు పంపిణీ**

**నారాయణఖేడ్ ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో మంత్రి దామోదర్**

సంగారెడ్డి మే 06 మనం న్యూస్ ప్రతినిధి : ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల కార్యాచరణ అమలు కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల కార్యకరణ కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నారాయణఖేడ్

- మిగతా 2లో..



# ఉద్యోగులు సమయపాలన పాటించాలి

**మంత్రి పొన్నం ప్రభాకర్**

**ఆర్డీవో కార్యాలయాన్ని మంత్రి ఆకస్మిక తనిఖీ**

హుస్నాబాద్ మే 7 మనం న్యూస్ : హుస్నాబాద్ లో ఇంటిగ్రేటెడ్ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్ ఆర్డీవో కార్యాలయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మిక తనిఖీలు చేశారు. ఆర్డీవో రామ్మూర్తి తో ఉద్యోగుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని సమస్యల పరిష్కారానికి వచ్చే వారికి నిరంతరం మానవతా దృక్పథంతో

- మిగతా 2లో..

# మాతృశ్రీకి ఎంపీ నివాళి

ఝరాసంగం. మే. 06,మనం. న్యూస్ : సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్‌లోని శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమానికి చెందిన మాతృమూర్తి మాతృశ్రీ అనసూయ మాత మంగళవారం శివైక్యం చెందిన విషయాన్ని తెలుసుకున్న జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ ఆశ్రమాన్ని సందర్శించి

- మిగతా 2లో..





# బొల్లారంను మోడల్ డివిజన్‌గా తీర్చిదిద్దాలి

**ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి**

**బొల్లారంలో జీహెచ్ఎంసీ అధికారులతో ఎమ్మెల్సీ మార్నింగ్ వాక్**

**3 గంటలపాటు పాదయాత్ర చేసిన అంజిరెడ్డి**

ఐడిఏ బొల్లారం,మే:06:(మనం న్యూస్) : ఐడిఏ బొల్లారంను ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దాలని ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు. బుధవారం ఉదయం

- మిగతా 2లో..

# వైద్య, ఆరోగ్యశాఖలో 18 వేల ఉద్యోగాల భర్తీ



మొదటి పేజీ తరువాయి

మున్సిపాలిటీ పరిధిలోని బాలసదనంలో స్థానిక శాసనసభ్యులు డా. సంజీవరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. బాల సదనం నూతన భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే సంజీవ రెడ్డి, ఎంపీ సురేష్ షెట్కర్ గార్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో సుమారు 18 వేల ఉద్యోగాల భర్తీని చేపట్టామన్నారు . త్వరలో మల్టీపర్పస్ ఏఎన్ఎం, నర్సింగ్ ఆఫీసర్ల ఉద్యోగ ఫలితాల ను వెల్లడిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,నేతృత్వంలో విద్యా, వైద్య, మహిళా సాధికారత, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగా బాల సదనాలను, అంగన్వాడీల ను కాపాడుకునే గురుతర బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదన్నారు. రాష్ట్రంలో అంగన్వాడీల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వ, సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా గర్భిణీ, బాలింతలకు, 3 నుండి 6 ఏండ్ల పిల్లలకి ఒక పూట సంపూర్ణ భోజనం, ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు టేక్ హోమ్ రేషన్ అందించడం, మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లలకి పూర్వ ప్రాథమిక విద్య అందించడంతోపాటు పోషకాహారం, ఆరోగ్యం, ప్రీ - స్కూలు, రోగ నిరోధకత, రిఫరల్ సేవలు, ఆరోగ్య పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. గ్రామాలలో ఏఎన్ఎంలు, అంగన్వాడి టీచర్లు, సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తల సేవలను అందిస్తున్నార న్నారు. ఈ సందర్భంగా వీరి సేవలను మంత్రి కొనియాడారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న బాలసదనం బాలికలతో మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖాముఖిగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాలసదనంలో తక్షణమే ఆర్ఓ ప్లాంట్ ని ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. అనంతరం వికలాంగులకు స్కూటీలను పంపిణీ చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళా, శిశు , వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ వారోత్సవాలలో జిల్లాలో చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ శుభ్రత, 18 సంవత్సరాల పైబడిన సిసిఐ పిల్లలను గుర్తించడం, ఆరోగ్య శిబిరాలు నిర్వహించుట, అత్యవసర సర్టిఫికెట్లు ఆరోగ్య కార్డుల కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం, సంస్థల నుండి పిల్లలను బయటికి డిశ్చార్జ్ చేసి తిరిగి వారికి పునరావాస కల్పించుట మరియు ఫాలో అప్ ప్రక్రియ, రెసిడెన్షియల్ స్కూల్స్ లో చేర్పు ప్రక్రియ ఇలాంటి అంశాలను జరిగిందని అధికారులు మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు డా. సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ షెట్కర్, మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కర్, సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, మున్సిపల్ కమిషనర్ ప్రశాంత్, సి డి పి ఓ సుజాత, ఆశ్రమ నిర్వాహకురాలు విజయ కుమారి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## బొల్లారంను మోడల్ డివిజన్ గా తీర్చిదిద్దాలి

మొదటి పేజీ తరువాయి

బొల్లారం డివిజన్లో జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఆయన మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఈ మేరకు స్థానిక సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాలనీల్లో పర్యటిస్తూ ప్రజల ఇబ్బందులను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాల్లో డ్రైనేజీ ఓవర్‌ఫ్లో సమస్యలపై స్థానికులు ఫిర్యాదు చేయగా, వెంటనే యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకే మార్నింగ్ వాక్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. బొల్లారం డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు అధికారులు, ప్రజలు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. నెలలో ప్రతి వారంలో ఒక్కరోజు మార్నింగ్ వాక్ చేసి, ప్రజల సమస్యలను పరిష్కారిస్తామన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధిక ప్రాధా న్యత ఇవ్వాలన్నారు. అధికారులు సమస్యల పరిష్కరానికి బాధ్యతగా పని చేయాలన్నారు. మార్నింగ్ వాక్ లో గుర్తించిన సమస్యలు వారంలోగా తగు ప్రతిపాదనలు సిద్ధం చేసి పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీసీ ప్రదీప్ కుమార్,బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు ఆనంద్ క్రిష్ణారెడ్డి,రవీందర్ రెడ్డి,బస్వరాజు,అనీల్ కుమార్,వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## ఉద్యోగులు సమయపాలన పాటించాలి

మొదటి పేజీ తరువాయి

వ్యవహరించాలని ఆదేశించారు. సమయ పాలన పాటించాలని సూచించారు. అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉన్నప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు పారదర్శకంగా ప్రజల్లోకి వెళ్తాయన్నారు. ఐడిఓసీ లో పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## గోశాలలో వివాహ వార్షికోత్సవం జరుపుకొన్న దంపతులు

జహీరాబాద్ మే 6 మనం న్యూస్: ఇటీవల కాలంలో వివాహ వార్షికోత్సవాలు, జన్మదినోత్సవాలు పాశ్చాత్య పోకడలకు పోకుండా సాంప్రదాయ రీతిలో, సనాతన సంస్కృతి పరంగా జరుపుకోవడం కొత్తరకం ట్రెండ్ గా మారింది. ఇదే కోవలో జహీరాబాద్ పట్టణానికి చెందిన రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్ గురులింగప్ప గాదిగే, శ్వేత దంపతులు జహీరాబాద్ మండలం కొత్తూరు(బి) గ్రామ శివారులోని సిద్దేశ్వర గోశాలలో తమ వివాహ వార్షికోత్సవాన్ని, జన్మ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. గో సేవ చేస్తూ, గోవులకు 56 రకాల గ్రాసంతో దానా ను సమర్పించి విభిన్న రీతిలో నిర్వహించిన ఈ తతంగం ఆహుతులను అబ్బురపరిచింది. వివాహ వార్షికోత్సవం తో పాటు గురులింగప్ప జన్మదినం కూడా కావడంతో వారి కుటుంబికులు, స్నేహితులు, నగర సంకీర్తన బృందం సభ్యులు పెద్ద ఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలిపారు. గోవులకు వివిధ రకాల కాయగూరలు, ఆకుకూరలు, ఫలాలు, నానబెట్టిన ధాన్యాలు, వివిధ రకాల దినుసులతో చెప్పన్ భోగ్ కార్యక్రమం నిర్వహించి వారి కుటుంబీకులతో కలిసి గో సేవ జరిపారు. అంతకు ముందు గోశాల లోని శ్రీ సత్యనారాయణ స్వామికి పూజ కార్యక్రమాలు ఒనరించి రసరమ్యకరమైన కీర్తనలు ఆలపించారు. స్వామి వారికి సైతం 56 రకాల ప్రసాదాన్ని నైవేద్యంగా సమర్పించారు. అనంతరం అతిథులకు మహాప్రసాదాన్ని అందజేశారు.



## మాతృశ్రీకి ఎంపీ నివాళి

మొదటి పేజీ తరువాయి

మాతృశ్రీ సమాధి మందిరంలో ప్రత్యేకంగా నివాళులర్పించారు. జహీరాబాద్, కోహిర్ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆశ్రమానికి వచ్చిన ఎంపీ, ముందుగా అనసూయ మాత సమాధి మందిరాన్ని దర్శించుకుని పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం అమ్మవారి ఆధ్యాత్మిక సేవలను, భక్తులకు అందించిన మార్గదర్శకత్వాన్ని స్మరించుకున్నారు. అవధూత గిరి , సిద్దేశ్వరనందగిరిఎంపీ పరామర్శించి ధైర్యం చెప్పారు. అమ్మ జ్ఞాపకాలు ఎప్పటికీ భక్తుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని, ఆమె చేసిన సేవలు అందరికీ ఆదర్శమని ఎంపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఉదయ శంకర్ పాటిల్, వేణుగోపాల్ రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు రమేష్ పాటిల్, కోట శ్రీనివాస్, బి కృష్ణ, వడ్ల సంగమేశ్వర్, బోయి ఎల్లన్న, తదితరులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎఫ్ఎంసిఎస్ నూతన అధ్యక్షుడిగా సత్యం ఏకగ్రీవం

జహీరాబాద్ మే 6 మనం న్యూస్: జహీరాబాద్ ప్రాంత ఎఫ్ఎంసిఎస్ నూతన అధ్యక్షుడిగా సత్యం ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర మత్స్య శాఖ సంగారెడ్డి జిల్లా ఫిషర్మెన్ మార్కెటింగ్ కో- ఆపరేటివ్ సొసైటీ జహీరాబాద్ ఎన్నికల ఆఫీసర్ సీనియర్ ఇన్ స్పెక్టరు శివలింగ వర ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఫిషర్మెన్ మార్కెటింగ్ కో ఆపరేటివ్ సొసైటీ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికలలో పాల్గొన్న ప్రతి ఎఫ్ఎంసిఎస్ సభ్యునికి ప్రత్యేకించి కృతజ్ఞతలు తెలిపారు. జహీరాబాద్ ఫిషర్మెన్ మార్కెటింగ్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు గా సత్యనారాయణ (సత్యం ముదిరాజ్ )ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షులు గా ఎన్నికైన సత్యం ముదిరాజ్ సొసైటీ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు.ప్రభుత్వం ద్వారా మత్స్య కారులకు ఏవిధంగా చెరువులలో చేప పిల్లలు విడిచి మత్స్య కారులకు ఆదుకుంటుందో అలాగే మార్కెటింగ్ సొసైటీ సభ్యులకు మత్స్య శాఖ అధికారులతో మాట్లాడి తమ జీవనోపాధి కొరకు రావాల్సిన పథకాలను అందరికి లబ్ది చేరే విధంగా నా భాధ్యతను నెరవేరుస్తానని ఆయన పేర్కొన్నారు. ఎఫ్ఎంసిఎస్ సొసైటీ ఫిషర్మెన్ మార్కెటింగ్ కో- ఆపరేటివ్ సొసైటీ సభ్యులుగా ఎన్నికయిన వారిలో ఏ. సత్య నారాయణ (సత్యం ముదిరాజ్ ) ఎఫ్ఎంసిఎస్ అధ్యక్షులు జహీరాబాద్, టి. అంజయ్య ఉపాధ్యక్షులు, సి. పరమేశ్వర్ కార్యదర్శిగా(సెక్రెటరీ) ఉన్నారు. అదేవిధంగా డైరెక్టర్లుగా జె జగన్, బి. ప్రశాంత్, టి. రాజు,ఏ. వెంకటేశం, టి. రాజు,జె. చంద్రశేఖర్ లు కూడా ఉన్నారు.

## పిఆర్టియు టిఎస్ జిల్లా గౌరవాధ్యక్షుడికి ఘన సన్మానం

జహిరాబాద్ మే 6 మనం న్యూస్: పిఆర్ టియు టిఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టరు తులసి రామ్ రాథోడ్ కు తోటి ఉపాధ్యాయుల సంఘం నాయకులు, మిత్రశ్రేయో భిలాషులు ఘనంగా సన్మానించారు.పిఆర్ టియు టిఎస్ సంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టరు తులసిరామ్ రాథోడ్ పెళ్లి రోజు సందర్భంగా ఆయా నాయకులు కలిసి పూలదండాలు, శాలువతో సన్మానం చేసి, కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలా శుభా కాంక్షలు తెలియజేసిన వారిలో వివిధ ప్రాంతాల ఉపాధ్యాయ సంఘాల నాయకులు, సహచర మిత్రులు అర్జున్ చవ్వాన్, రమేశ్ బానోత్, హీరాలాల్ చవ్వాన్, హన్మంత్ పవార్, హీరాలాల్ పవార్, సుభాష్ రాథోడ్, హీరు రాథోడ్,లాల్ సింగ్, కిషన్ పవార్, వేణుకుమార్ రాథోడ్ తదితరులు ఉన్నారు.



# అమ్మ జ్ఞాపకాలు చిరస్మరణీయం!

**రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ**

**భక్తిశ్రద్ధలతో సమాధి వేడుకలు**

**రుద్రాక్షలతో మాతృశ్రీకి నివాళులు**

**భారీగా తరలివచ్చిన భక్తులు**



ఝరాసంగం. మే. 06. మనం న్యూస్ : సంగారెడ్డి జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ సంస్థానానికి చెందిన మాతృమూర్తి మాతృశ్రీ అనసూయ మాత (అమ్మ) సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. మంగళవారం అనసూయ మాత శివైక్యం పొందడంతో వారి సమాధి కార్యక్రమానికి మంత్రి రాజనర్సింహ హాజరై నివాళులర్పించారు. దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో అమ్మ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. వేద పాఠశాల ఏర్పాటు చేసి వేద అధ్యయనానికి ప్రోత్సాహం ఇవ్వడం, విశ్వ మానవ ధర్మ ప్రచారం, ఆలయాల నిర్మాణం, వృద్ధాశ్రమ సేవలు, ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి ఇటీవల కాలంలో ప్రభుత్వానికి భూమి ఇవ్వడం వంటి కార్యక్రమాలను ఆయన గుర్తు చేశారు. అంతకు ముందు మాతృశ్రీ అనసూయ మాతకు మంగళస్నానం, ఇష్టలింగ పూజ, రుద్రాభిషేకం, మహా మంగళహారతి నిర్వహించి భక్తులకు దర్శన అవకాశం కల్పించారు. అనంతరం బర్దిపూర్ గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. మంగళవాయిద్యాలు, డప్పు చప్పుళ్లు, భజన సంకీర్తనల మధ్య అమ్మవారి ఊరేగింపు కన్నుల పండుగలా సాగింది. అమ్మ భక్తులు కన్నీటి పర్యంతమై రుద్రాక్ష మాలలతో సమాధి కార్యక్రమం నిర్వహించి నివాళులర్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆశ్రమ పీఠాధిపతులు అవధూతగిరి, సిద్ధేశ్వరానందగిరి, దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం ఆధ్వర్యంలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేపట్టారు. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, వివిధ పార్టీల నాయకులు, ఆశ్రమాల పీఠాధిపతులు తదితరులు హాజరై అమ్మకు నివాళులర్పించారు.









# వైద్యరంగంలో నూతన ఆవిష్కరణలు ఎంతో అవసరం

**రాష్ట్రంలో క్వాలిటీ మెడికల్ ఎడ్యుకేషన్ కు చర్యలు తీసుకున్నాం**

**పుస్తకావిష్కరణ లో మంత్రి దామోదర్ రాజనర్సింహా వెల్లడి**

సంగారెడ్డి మే 06 మనం న్యూస్ ప్రతినిధి : రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, సంగారెడ్డి లోని తన నివాసంలో ప్రముఖ ఓరల్ & మ్యాక్సిలోఫాసియల్ నిపుణులు డా. చిత్తలూరి లక్ష్మణ్ రాయ్ రచించిన 'ఓరల్ అండ్ క్లినికల్ గైడ్' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ. వైద్యరంగంలో నూతన ఆవిష్కరణలు ఎంతో అవసరం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో క్వాలిటీ మెడికల్ ఎడ్యుకేషన్ కు చర్యలు చేపట్టామన్నారు. తెలంగాణ లో చదువుకున్న వైద్య విద్యార్థులకు , జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉన్నాయన్నారు. అదే వరవడితో తెలంగాణ ప్రభుత్వం వైద్య విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. డా. చిత్తలూరి లక్ష్మణ్ రాయ్ రచించిన ఈ పుస్తకం వర్ధమాన డెంటల్ డాక్టర్లకు క్లినికల్ గైడ్ గా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా పుస్తక రచయితను మంత్రి అభినందించారు. ఈ పుస్తక ఆవిష్కరణలో జాతీయ డెంటల్ అసోసియేషన్ సభ్యులు డా. ప్రమోద్ కుమార్, డా. సుధీర్ రామ్ శెట్టి పాల్గొన్నారు.



## సంగారెడ్డి అడిషనల్ కలెక్టర్‌గా టీఎల్. సంగీత



సంగారెడ్డి, మే 06 మనం న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)గా టి.ఎల్. సంగీత బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయ అధికారులు, సిబ్బంది ఆమెకు స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం రెవెన్యూ శాఖ అధికారులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులతో ఆమె సన్నిహితంగా పరిచయం చేసుకున్నారు. అడిషనల్ కలెక్టర్‌గా జిల్లా అభివృద్ధి, రెవెన్యూ పరిపాలనను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని టి.ఎల్. సంగీత తెలిపారు.



# గ్లోకెం పరిశ్రమలో అగ్ని ప్రమాదం

**పరిశ్రమలో అకస్మాత్తుగా మంటలు చెలరేగి దట్టంగా అలుముకున్న పొగ**

**ఫైర్ ఇంజిన్ తో మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది.**

**భయంతో పరుగులు తీసిన కార్మికులు**

ఐడిఎ బొల్లారం ,మే,06;(మనం న్యూస్) : బొల్లారం డివిజన్ పరిధిలో ఉన్న పారిశ్రామికవాడలోని గ్లోకెం ఇండస్ట్రీస్ లిమిటెడ్ పరిశ్రమలో బుధవారం ఉదయం 10 గంటల సమయంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో దట్టమైన పొగలు అలుముకున్నాయి.దీంతో భయంతో కార్మికులు బయటికి పరుగులు తీశారు.వెంటనే అప్రమత్తమైన పరిశ్రమ వర్గాలు మంటలను అదుపులోకి తీసుకున్నారు మంటలు ఆర్పే సమయం లో పవిత్ర అనే కార్మికుడికి స్వల్ప గాయాలయ్యాయి.వెంటనే చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

**పరిశ్రమల్లో తరచూ ప్రమాదాలు అధికారుల అలసత్వం**

**స్థానికుల ఆరోపణ**

తరచూ వివిధ పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అధికారులు సరైన పర్యవేక్షణ లేకుండా పరిశ్రమలు నిర్వహించడంతో అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ పక్కనే ఉన్న గడ్డపోతారం పారిశ్రామిక వాడలో రెండు పరిశ్రమల్లో అగ్నిప్రమాదాలు జరిగాయని బొల్లారంలో గ్లోకెం పరిశ్రమలో అగ్ని ప్రమాదం జరగడం దీన్నిబట్టి చూస్తే ప్రమాదం జరగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయవలసిన అధికారులు చూసి చూడనట్టు గా వ్యవహరించడంతో తరుచూ అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పరిశ్రమల్లో తనిఖీలు చేస్తూ ప్రమాదాలు జరగకుండా నివారించాలని స్థానికులు కోరారు.

## గౌరారం ఎస్సైగా జే.ఆరోగ్యం బాధ్యతలు



వర్గల్ మే6 మనంన్యూస్: గౌరారం ఎస్సైగా జే.ఆరోగ్యం బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రజల భద్రత ప్రథమ కర్తవ్యం అని ప్రతి ఫిర్యాదును సమయానికి పరిష్కరించేందుకు దృఢ సంకల్పంతో పనిచేస్తానన్నారు. నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. మహిళా భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, యువతలో చట్టాలపై అవగాహన కల్పించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. ప్రజలు పోలీసులతో సహకరించి శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పనితీరును
# అడిషనల్ కలెక్టర్ పాండు పరిశీలన



సంగారెడ్డి, మే 06 మనం న్యూస్ ప్రతినిధి : జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ పాండు ఆదేశించారు. బుధవారం పుల్కల్ మండలంలోని పుల్కల్, గొంగళూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి, కొనుగోలు ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో రైతులకు అందుతున్న సౌకర్యాలు, ధాన్యం తూకం విధానం, రికార్డు నిర్వహణ, తేమ శాతం తదితర అంశాలను వివరంగా తనిఖీ చేశారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ధాన్యాన్ని అమ్ముకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలులో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని, రైతులకు తగిన మద్దతు ధర (ఎమ్ ఎస్ పీ) ప్రకారం చెల్లింపులు సమయానికి జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం రవాణాకు సంబంధించి జాప్యం జరగకుండా ట్రాన్స్పోర్ట్ వాహనాలను పెంచాలని సూచించారు. కేంద్రాల్లో తాగునీరు, నీడ, కూర్చునే సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలని, రైతులు ఎక్కువసేపు వేచి ఉండకుండా వేగవంతంగా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు రైతులతో మాట్లాడిన అడిషనల్ కలెక్టర్, కొనుగోలు కేంద్రాల్లో ఉన్న సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



సంగారెడ్డి మే 06 మనం న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి, కంది మండలాల్లో బుధవారం టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పర్యటించారు. సంగారెడ్డి మండలం కుల్పగూరు గ్రామంలో పిఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ రైతులు ప్రైవేటు మిల్లర్ల వద్ద వడ్లు అమ్మ కూడదని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యం అమ్మాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ జావిద్ వార్డ్ మెంబర్ లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు చిద్రుప్ప రఘు, బలరాం, బుచ్చిరాం లు, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ కార్యకర్త కు చెందిన ఇందిరమ్మ గృహ ప్రవేశం లో పాల్గొన్న నిర్మలా జగ్గారెడ్డి

అనంతరం బేగంపేట గ్రామం లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహ ప్రవేశం లో నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీ కి చెందిన గ్రామ కార్యకర్త ఎల్లా గౌడ్ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా గృహం నిర్మాణం పూర్తయింది. ఎల్లా గౌడ్ ఇంటి గృహ ప్రవేశానికి నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరవడం విశేషం. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తన మన అనే బేధం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. ఏ పార్టీకి చెందిన వారైనా ఎలాంటి వివక్ష లేకుండా ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు చిదృప్ప రఘు గౌడ్, మహేష్ గౌడ్ లు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఎమ్మెల్యే, డిసిఎంఎస్ చైర్మన్ ఆశీర్వాదం

ఝరాసంగం. మే 06,మనం. న్యూస్ : ఝరసంఘం మండలం చిలేపల్లి గ్రామం, కేతకీ సంగమేశ్వర ఆలయ రాగోజీ ఫంక్షన్ హాల్ ఢ వాసవి కళ్యాణ మండపంలో జైరామ్ రెడ్డీ కుతురి వివాహానికి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన గౌరవ శాసనసభ్యులు శ్రీ కొనింటి మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, హోతి బి గ్రామ సర్పంచ్ మచ్చేందర్,మాజి ఎంపీపీ బొగ్గల సంగమేశ్వర్, మాజి ఆలయ చైర్మన్ నరసింహ గౌడ్,పట్టణ అధ్యక్షులు ఎజాస్ బాబా,న్యామతబాద్ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి ,మాజి సర్పంచ్ పరమేష్ పటేల్,వెంకట్ రెడ్డి,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు.



## మాతృశ్రీకి చిన్నారి నివాళి



ఝరాసంగం. మే. 06.మనం. న్యూస్ : సంగారెడ్డి జిల్లా బర్దిపూర్ ఆశ్రమ మాతృమూర్తి మాతృశ్రీ అనసూయ మాత గత మంగళవారం శివైక్యం చెందిన విషయం తెలిసిందే. అదే గ్రామానికి చెందిన చిన్నారి దాక్షాయిని ప్రతిరోజూ తన తండ్రితో కలిసి అమ్మ దర్శనానికి వచ్చేది. బుధవారం కూడా రోజువారిలాగే అమ్మ దర్శనం కోసం ఆశ్రమానికి వచ్చింది. కానీ అమ్మ కనిపించకపోవడంతో అక్కడ ఉన్న అమ్మవారి ఫోటోను చూసి చిన్నారి ఒక్కసారిగా కన్నీళ్లుపెట్టింది. అనంతరం అమ్మవారి ఫోటోకు ముద్దుపెట్టి నివాళులర్పించింది. ఈ హృదయ విదారక దృశ్యం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చిన్నారిని చూసిన ఆశ్రమ వాసులు, ౦ఎ ఫోటోలు చూసిన మాతృశ్రీ భక్తులు కన్నీటి పర్యంతమవుతున్నారు.



## ఎడకులపల్లి పీఏసీఎస్ చైర్మన్‌గా శివకుమార్

ఝరాసంగం, మే 06, మనం. న్యూస్ : ఎడకులపల్లి పీఏసీఎస్ చైర్మన్‌గా మల్కాపురం శివకుమార్ , పాలకవర్గ సభ్యులు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న సొసైటీ వైస్ చైర్మన్ కాంతమ్మ డైరెక్టర్స్ శ్రీనివాస్ అనంత్ రామ్ గౌడ్ రాజు శ్రీశైలము బస్కర్ , బస్వరాజు ఎడకులపల్లి సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి చిలేమామిడి సర్పంచ్ జైరాజు జొన్నగమ సర్పంచ్ విజయలక్ష్మి క్రిష్ణ ఈదులపల్లి సర్పంచ్ సంగమని నాగేశ్వర్ మరియు మాచ్నూర్ సర్పంచ్ మాధవి వెంకటేశం మరియు వివిధ గ్రామాల ,ఉపసర్పంచ్ లు, వార్డు సభ్యులు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు సెంటర్లను మహిపాల్ రెడ్డి సందర్శన

నంగునరు మే 06 మనం న్యూస్ : సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ముండ్రాయి కోనాయిపల్లి తిమ్మాయిపల్లి గ్రామాలలో మాజీ మంత్రివర్యులు స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు ఆదేశానుసారం ఈ రోజు కొనుగోలు సెంటర్లను పి.ఎ.సి.ఎస్ పాలమాకుల అధ్యక్షులు ఎల్లంకి మహిపాల్ రెడ్డి సందర్శించరు మాట్లాడుతూ రానున్న రోజులలో వర్షాలు వచ్చే సూచన ఉన్నందున రైతులు తమ ధాన్యాన్ని టార్పాలిన్లతో కప్పుకొని జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు లారీల సమస్య ఉన్నందున లారీ అసోసియేషన్ అధ్యక్షులతో మాట్లాడి సెంటర్లకు సమయానుకూలంగా లారీలను పంపాలని చెప్పారు మిల్లుల వద్ద దిగుమతి లో సమస్యలు ఉన్నందున డి.ఎస్.ఓ మాట్లాడి త్వరగా దిగుమతి అయ్యాలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎండలు బాగా ఉన్నందున హమాలీలు ఉదయం 7 గంటల నుండి నుండి సాయంత్రం 4 గంటల చేసుకోవాలని తెలిపారు. తహసిల్దార్ ప్రవీణ్ రెడ్డి, ఆర్.ఐ లింగం, ఏ.ఈ.ఓ ప్రేమ్ సాగర్ ఏ.పీ.ఎం శ్రీనివాస్, పి.ఎ.సి.ఎస్ సెక్రటరీ రాజేందర్ యాదగిరి రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్రంపై కేంద్రం వివక్ష

## మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ మే 7 మనం న్యూస్ : తెలంగాణ కు వస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్ ఇంచార్జి మంత్రి గా మీకు స్వాగతం చెప్తాం అది రాజకీయ వ్యవస్థీకృత విధానం. కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా తెలంగాణ మంత్రిగా అడుగుతున్న గత 12 సంవత్సరాలుగా రాష్ట్రానికి ఏం చేశారు.. గత 10 సంవత్సరాలుగా కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు కేంద్రాన్ని అడగలేదా..? ఫెడరల్ సిస్టమ్ లో ముఖ్యమంత్రి ప్రధాన మంత్రి అనే సంబంధాలు లేకుండా రాజకీయంగా దూరం చేశారు కావచ్చు. మేము ప్రధానమంత్రి నుండి మొదలుపెడితే ప్రతి కేంద్ర మంత్రి వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రులు వెళ్లి మాకు కావాల్సిన అంశాలపై వినతులు ఇస్తున్నాం. రాష్ట్రంపై వివక్ష చూపిస్తున్నారు..ఆంధ్రప్రదేశ్ కి నిధులు ఇస్తే మాకు ఏం అక్షేపణ లేదు. తెలంగాణ కు నిధులు ఇచ్చే బాధ్యత కేంద్ర బీజెపి ప్రభుత్వం ది. మా దగ్గర నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు 8 మంది ఎంపీలు మీకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అభివృద్ధి లో సహకరించకపోతిరి..వివక్ష పూరితంగా కక్ష పూరితంగా వ్యవహరిస్తిరి. ఆఖరికి తెలంగాణ అమరవీరులను అవమానపరుస్తూరు 1966 నుండి అమరవీరుల ఆకాంక్షలను అవమాన పరిచేలా తల్లిని చంపి బిడ్డను పుట్టించారు అని అవహేళనగా మాట్లాడుతూరు. మరో ఎంపీ తెలంగాణ ను పాకిస్తాన్ విభజన తో పోల్చుతారు. బీజేపీ తెలంగాణ పై ఎంత అక్కసు ఉందో తెలుస్తుంది..అమరవీరులు కావడానికి కాంగ్రెస్ కారణం అంటారు. ఒక ఓటు రెండు రాష్ట్రాలు అని కాకినాడ లో అన్నది మీరు కాదా..? రెండు రాష్ట్రాలు ఇచ్చినప్పుడే తెలంగాణ ఇచ్చి ఉంటే ఇంత మంది చనిపోయే వారా..? మీ నిర్లక్ష్యం వల్ల మీ రాజకీయ ఒత్తిడి వల్ల ఒక ఓటు రెండు రాష్ట్రాలు ఏర్పాటు చేయక తెలంగాణ కు ద్రోహం చేశారు. బీజేపీ తెలంగాణ ద్రోహి.. తెలంగాణ ఇచ్చిన తర్వాత పార్లమెంట్ వేదికగా బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ ఏర్పడింది. పార్లమెంట్ లో బిల్లు పాస్ అయి ..రాష్ట్రపతి ఆమోదం పొందితే తెలంగాణ పాకిస్తాన్ విభజన తో ఒక వెదవ పోల్చుతున్నాడు. స్పీకర్ గారు రికార్డుల నుండి తొలగించాలని చెప్పాం. కాంగ్రెస్ మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు.



రైతులు ఇబ్బందులు పడితే వారికి సంతోషం.. ఎవరైనా ఆత్మహత్య చేసుకుంటే వారికి రాక్షసానందం. ఎవరైనా పొరపాటు లో యాక్సిడెంట్ లో చనిపోతే వారికి పండగ లాగ ఇలాంటి రాజకీయాలు తగదు. ప్రజల సమస్యల పట్ల మీరు రాక్షసానందం పడితే ప్రజలు గమనిస్తున్నారు.. ఇది మంచిది కాదు. కేటీఆర్ రాహుల్ గాంధీ కి బేషరతుగా క్షమాపణలు చెప్పాలి. రాహుల్ గాంధీ లాంటి మానవతా హృదయం ఉన్నవారు ఈ దేశంలో ఏ నాయకుడు దొరకడు. అసలు రాజకీయాల్లో అటువంటి మానవత్వం ఉన్న నాయకుడు రాహుల్ గాంధీ. అభివృద్ధి లో తెలంగాణ ను అగ్రగామిగా తీసుకుపోతున్న రేవంత్ రెడ్డి పై ఇష్టారీతిన మాట్లాడుతున్నారు. తిట్లు కూడా ఫ్రిఫెషన్ సబ్జెక్ట్ పెట్టేలా దానికి చీఫ్ చేసేలా మాట్లాడుతున్నారు. కేటీఆర్ అమెరికా పోయి వచ్చాడని అనుకుంటున్నారు. కేటీఆర్ వ్యాఖ్యలు మంచివి కాదు వెనక్కి తీసుకోవాలి . అనవసర వ్యాఖ్యల వల్ల మీ వ్యక్తిత్వాన్ని నష్టపరుచుకోవడం మంచిది కాదు. ధాన్యం కొనుగోలు మొక్కజొన్న , వరి కొనుగోలుకు సంబంధించి ప్రతిరోజూ ముఖ్యమంత్రి ,సంబధిత శాఖ మంత్రి ,చీఫ్ సెక్రటరీ జిల్లా కలెక్టర్ లతో సమీక్షిస్తూ రైతులకు ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం రైతు ప్రభుత్వం ప్రతి గింజ కొంటుంది. మేము ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేశాం. 21 వేల కోట్లు రైతు రుణమాఫీ చేసిన దేశంలో ఏకైక ప్రభుత్వం తెలంగాణ గత ప్రభుత్వం మాదిరి లక్ష రూపాయల ఐదు సార్లు విడతల వారిగా వడ్డీకి కూడా సరిపోని విధంగా చేయలేదు. వ్యవసాయంపై సదస్సు లు నిర్వహిస్తూ రైతులకు శాస్త్రవేత్తల ద్వారా అవగాహన కల్పిస్తున్నాం. రైతులకు సబ్సిడీ ద్వారా అధునాతన యంత్రాలు అందిస్తున్నాం.. రైతు భరోసా ఇస్తున్నాం. శాసన సభలో ఎన్నికల్లో , పార్లమెంట్ ఎన్నికల్లో ,ఎమ్మెల్సీ ఎన్నికల్లో ,ఉప ఎన్నికల్లో,సర్పంచ్, ఎన్నికల్లో ,మున్సిపల్ ఎన్నికల్లో ఓడిపోయి నైరశ్యంలో ఉన్న పార్టీ నీ నడిపోయలేక కుటుంబ కలహాలు చేయలేక బి ఆర్ ఎస్ నాయకత్వం రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డి లను తిట్టడం వల్ల మేము గొప్ప నాయకులం అని చూపుకునే ప్రయత్నం చేస్తున్నారు. రాహుల్ గాంధీ నీ విమర్శిస్తే మీకు ఏదో ఖ్యాతి దొరుకుతుంది అనుకుంటే అది దురదృష్టకరం. కేటీఆర్ భాష మంచిది కాదు తీవ్రంగా ఖండిస్తున్న వరంగల్లో రైతు ఫెయిల్యూర్స్ మీద మీటింగ్ పెట్టే హక్కు మీకుంది.. రైతులకు మీరేం చెప్పారు మీరేం చేశారు మేము ఏం చెప్పాం మేము ఏం చేస్తున్నాం.. అని అదే వేదిక మీద చర్చకు మేము సిద్ధంగా ఉన్నాం. రైతుల ఆత్మహత్యల నిర్లక్ష్యం చేసిన మీరు రైతు సమస్యల గురించి చర్చ పెడితే శాసన సభ తప్పించుకుని వెళ్లే మీరు.. మాట్లాడితే ఎలా. కేటీఆర్ వ్యాఖ్యలు దురదృష్టకరమ్.. తీవ్రంగా ఖండిస్తున్న. రైతులకు బేడీలు వేసిన ప్రభుత్వం మీది.. మల్లన్న సాగర్ గౌరవెల్లి రైతుల మీద విచక్షణ రహితంగా లాటిచార్జీలు చేసింది మీరు. అర్ధరాత్రి దాడి చేసింది మీరు ఈరోజు రైతుల గురించి మాట్లాడితే హాస్యంగా ఉంది. కుర్చీ వేసుకుని గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తామని ఎంత వరకు పూర్తి చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో బి ఆర్ ఎస్ అవినీతి చేసిందని ఇది వారికి ఏటీఎం అని చెప్పిన మోదీ నడ్డా ,అమిత్ షా మీ ఆరోపణల మేరకు తెలంగాణ ప్రభుత్వం విచారణ చేసి ఘోష్ కమిషన్ విచారణ చేసి.. రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించింది. కిషన్ రెడ్డికి బండి సంజయ్ లు బిఆర్ఎస్ తో సంబంధం లేకపోతే తెలంగాణ ప్రభుత్వం వేసిన సీబీఐ విచారణను.. ఎందుకు ఆదేశించడం లేదు.. కెసిఆర్ కుటుంబాన్ని కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. విద్యుత్ కొనుగోలు కుంభకోణం పై సీబీఐ విచారణకు ఆదేశిస్తే భుజాలు తడుముకుంటున్నారు. నిజం నిగ్గు తేల్చి ప్రజల ముందు ఉంచండి..దోషి కేసీఆర్ అయితే శిక్షించండి.. మీరు చర్యలు తీసుకోకుండా బీజేపీ బి ఆర్ ఎస్ కలిసి ఎదురు దాడికి దిగుతున్నారు. బీజేపీ బి ఆర్ ఎస్ కలిసి ఒకే ట్యూన్ వినిపిస్తున్నారు.

# ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు ఆందోళన

నంగునూరు, మే 06 మనం న్యూస్ : సిద్దిపేట జిల్లా నంగునూరు మండల పరిధిలోని తిమ్మాయపల్లి గ్రామానికి చెందిన రైతులు ప్రభుత్వం వెంటనే ధాన్యం సేకరణలో జాప్యం లేకుండా కొనుగోలు చేయాలని, తాలు పేరుతో రైతులను వేధిస్తున్న మిల్లర్లను పై చర్యలు తీసుకోవాలని బుధవారం రోజు సిద్దిపేట నుండి హనుమకొండ వెళ్లే జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలుపుతూ ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న రాజగోపాల్ పేట ఎస్సై వివేక్ ,పోలీసు సిబ్బంది అక్కడికి చేరుకొని రైతులకు నచ్చజెప్పి సంబంధిత అధికారులతో మాట్లాడించి రైతులను ఆందోళన విరమింప చేశారు. అనంతరం ఈ నిరసన కార్యక్రమంలో రైతులు మాట్లాడుతూ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించి 15 రోజులు కావస్తుంది. ఇప్పటివరకు రెండు లారీలు ధాన్యాన్ని క్లీన్ చేసి వ్యవసాయ అధికారి సెలెక్ట్ చేసి ధాన్యం సేకరించి మిల్లుకు పంపగా తాలు పేరుతో గత మూడు రోజులుగా ధాన్యం దిగుమతి చేసుకోకుండా ఇబ్బందులకు గురి చేస్తా ఉన్నారు. గ్రామంలో మూడు రోజులుగా ధాన్యం కొనుగోలు నిలిపేశారు. ధాన్యాన్ని బి గ్రేడ్ లో సెలెక్ట్ చేసినప్పటికీ మిల్లర్లు ఇబ్బందులకు చేయడం చాలా బాధాకరమని , నిన్నటి రోజున రాత్రి కురిసిన వర్షానికి రైతులు చాలా అవస్థలు పడతా ఉన్నామని అన్నారు. ఈధర్నా కార్యక్రమంలో రైతులు , తదితరులు పాల్గొన్నారు.



# రైతుల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం

## మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి

నంగునూరు మే 06 మనం న్యూస్ : రైతుల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ముఖ్య రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని మార్కెట్ కమిటీ చైర్మన్,దేవులపల్లి యాదగిరి పేర్కొన్నారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక రైతువారోత్సవాల కార్యక్రమంలో భాగంగా నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో బుధవారం రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి, రైతులకు వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలు, రైతులు తమ పంటలకు సరైన ధరలు పొందే మార్గాలు, అలాగే బ్యాంకుల ద్వారా లభించే దీర్ఘకాలిక, స్వల్పకాలిక పంట రుణాలపై అధికారులు వివరంగా అవగాహన కల్పించారు. రైతులు ఆధునిక మార్కెటింగ్ విధానాలను అనుసరించి లాభాలను పెంచుకోవాలని సూచించారు.



మండల వ్యవసాయ అధికారిని (ఏవో) గీత రైతులు పంట మార్పిడి విధానాన్ని పాటించి భూసారాన్ని కాపాడాలని రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులను ఎక్కువగా వదలన్నారు. రసాయన ఎరువులు ఇదే విదంగా వాడుతు విరామం లేకుండా వరి సాగు చేస్తుంటే భవిష్యత్ తరానికి అనారోగ్యలు ఇచ్చిన వాల్లమౌతామని తెలిపారు. కావున పంట మార్పిడితో పాటు సేంద్రియ ఎరువులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ సిద్దన్నపేట సర్పంచ్ సంగు పురేందర్,మార్కెట్ కమిటీ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాగు శ్రీకాంత్ యాదవ్ మాజీ సర్పంచులు మాయొజు రవీంద్ర చారి, వార్డ్ సభ్యులు కందికట్ల రాజు, డైరెక్టర్లు, గొట్టం రంగారెడ్డి,ఐలయ్య,జీవన్ నాయక్,జిన్నా శ్రీనివాస్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ కరెడ్ల లక్ష్మరెడ్డి, మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, పంగ రాజశేఖర్ రెడ్డి, బంగారు నర్సిములు,కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జేఎన్టీయూ ఫార్మసీ విద్యార్థులకు సర్పంచ్ రామచంద్ర రెడ్డి విరాళం

చౌటకూర్ మే 06 (మనం న్యూస్) : చౌటకూర్ మండలం సరాఫ్పల్లి గ్రామ సర్పంచ్ నందికంటి రామచంద్రారెడ్డి జేఎన్టీయూ ఫార్మసీ కళాశాల విద్యార్థులకు విరాళం అందజేశారు. జేఎన్టీయూలోని ఫార్మసీ కళాశాలలో విద్యనభ్యసిస్తు న్న విద్యార్థులు ఈ నెల 7, 8వ తేదీల్లో మెడోవా-2కె26 ఫెస్ట్ నిర్వహిస్తున్నారు. ఈ ఫెస్ట్ నిర్వహణకు అయ్యే వ్యయం విద్యార్థులే భరించాలి. అయితే, వారు కొంత మేరకు విరాళాలు పోగు చేసుకోవడమే కాకుండా, ఇతర దాతల వద్ద కూడా సేకరిస్తున్నారు. ఫార్మసీ కళాశాల వార్షికోత్సవాల్లో భాగంగా టెక్ ఫెస్ట్, స్పోర్ట్ డే, వార్షికోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ టి.కిషన్కుమార్రెడ్డి, జేఎన్టీయూ రెక్టార్ విజయ-కుమార్రెడ్డి, రిజిస్ట్రార్ కె.వెంకటేశ్వరావులు హాజరవుతున్నారని ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సునీతారెడ్డి తెలిపారు.



### పొన్న వాహన అలంకృతుడై విహరించిన వైకుంఠ నాథుడు

వర్గల్ మే6 మనం న్యూస్: వేణుగోపాలస్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి కోరిన కోరికలు తీర్చే కల్పతరువు పొన్న వృక్షమే వాహనంగా పొన్న వాహన అలంకృతుడై వర్గల్ పురవీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. స్వామివారి పొన్న వాహన ఉత్సవం భక్తుల గోవింద నామస్మరణ,మహిళల కోలాటాలు,భక్తుల మంగళ నిరాజనాలతో అత్యంత వైభవంగా జరిగింది. భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాదాలను అందజేశారు.

## వధూవరులను ఆశీర్వదించిన మంత్రి రాజనర్సింహ

మనం న్యూస్ వట్పల్లి మే 06:- వట్పల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ కీర్తిశేషులు మాచ్కూరి చిన్న గోపాల్ మనుమడు దశరథ్ సంధ్యారాణి వివాహ వేడుకకు తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో ఫొటోలు దిగారు. నాయకులతో, కార్యకర్తలతో ముచ్చటించారు. ఆత్మకమిటీ చైర్మన్ కచూర్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్ జోషి, సంగారెడ్డి జిల్లా యువజన ప్రధానకార్యదర్శి వినయ్ గౌడ్, భూత్కూర్ సర్పంచ్ విశ్వాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్ రావు పాటిల్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ పరపతి సంఘాల సొసైటీ చైర్మన్గా పంజా రాజయ్య ఏకగ్రీవం



అక్కన్నపేట్ మండలం మే 06 (మనం న్యూస్) : అక్కన్నపేట మండలంలోని కట్కూరు గ్రామ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల పాలకవర్గాలు బుధవారం సొసైటీ చైర్మన్ పంజా రాజయ్య డైరెక్టర్ల సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ కట్కూరు సొసైటీ నియోజకవర్గంలోనే చిన్న సొసైటీ అని అన్నారు. దీన్ని క్రమక్రమంగా రైతుల సహకారంతో అభివృద్ధి చేస్తూ వస్తున్నామన్నారు.గత ఏడాది ఫిబ్రవరి 14న ప్రభు పిఏసిఎస్ పాలకవర్గాల గడువు ముగిసిందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 19 వరకు పొడిగించిందని తెలియజేశారు. ఈ గడువు కూడా ముగియడంతో, ఇక పొడగించకుండా ఈ పాలకవర్గాలను ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. దీంతో పలువురు సొసైటీ చైర్మన్లు కోర్టును ఆశ్రయించారని, హైకోర్టులో సొసైటీలకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. దీంతో మరోమారు బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో కట్కూరు సొసైటీని అంచలంచలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. దీనికోసం సర్పంచ్ కొడముంజ బాలరాజు తోపాటు డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ పాండు



పుల్కల్ మే 06 (మనం న్యూస్) : జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ పాండు ఆదేశించారు. బుధవారం పుల్కల్ మండలంలోని పుల్కల్, గొంగ్లూరు గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి, కొనుగోలు ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో రైతులకు అందుతున్న సౌకర్యాలు, ధాన్యం తూకం విధానం, రికార్డు నిర్వహణ, తేమ శాతం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ధాన్యాన్ని అమ్ముకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలులో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని, రైతులకు తగిన మద్దతు ధర ప్రకారం చెల్లింపులు సమయానికి జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం రవాణాకు సంబంధించి జాప్యం జరగకుండా ట్రాన్స్పోర్టు వాహనాలను పెంచాలని సూచించారు. కేంద్రాల్లో తాగునీరు, నీడ, కూర్చునే సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలని, రైతులు ఎక్కువ సేపు వేచి ఉండకుండా వేగవంతంగా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. పలువురు రైతులతో మాట్లాడిన అడిషనల్ కలెక్టర్, కొనుగోలు కేంద్రాల్లో ఉన్న సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ కృష్ణ ఉన్నారు.



### నంగునూరులో రైతు గోస

నంగునూరు మే 06 మనం న్యూస్: - సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో బుధవారం రోజున సాయంత్రం ఆకస్మితిగా వర్షం రావడంతో రైతులు చేతుకు అందిన వరి పంట కాంట ఎక్కే సమయంలో తడిసిపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు ప్రభుత్వం అధికారులు వెంటనే తడిసిన వడ్లను కొనుగోలు చేయాలని రైతులు పేర్కొన్నారు

## కారు ఢీకొని నలుగురికి తీవ్ర గాయాలు

చౌటకూర్ మే 06 (మనం న్యూస్) : తడ్ దన్ పల్లి టోల్ ప్లాజా సమీపంలో బుధవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కారు డ్రైవర్ అతివేగంగా నడుపుతూ నియంత్రణ కోల్పోవడంతో ముందుగా వెళ్తున్న బైక్ను వెనుక నుంచి బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు.ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే ఎన్ హెచ్ ఎ ఐ అంబులెన్స్ సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించింది. వారిలో ఇద్దరు బైక్పై ప్రయాణిస్తున్న బాధితులను సంగారెడ్డి లోని బాలాజీ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, మరో ఇద్దరిని స్థానికులు వ్యక్తిగత వాహనంలో ఆసుపత్రికి తీసుకెళ్లారు.సంఘటన స్థలానికి ఆర్ పి వి బృందం చేరుకుని భద్రతా చర్యలు చేపట్టి, దెబ్బతిన్న వాహనాలను హెచ్ ఏ ఐ క్రేన్ సహాయంతో రహదారి పక్కకు తరలించారు. ఈ ప్రమాదంతో రహదారిపై ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడలేదు. ప్రాజెక్టు ఆస్తికి కూడా ఎటువంటి నష్టం కలగలేదు. ఈ ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కారు డ్రైవర్ అతివేగమే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా భావిస్తున్నారు. గాయపడిన వారిలో అందోల్ మండలం చింతకుంట గ్రామానికి చెందిన ప్రభాకర్ (48), అతని భార్య మహేశ్వరి (40) ఉన్నారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.



# సిద్దిపేట బడా నేత చిల్లర రాజకీయాలు

**అనుచరులతో అక్రమాలు చేయించి నాపై విమర్శలా ?**

**గ్యార మల్లేశం భూమిని కొట్టేసిన వారిని ఎవరినీ వదలను.**

**బాధితుడికి అండగా ఉంటా.. న్యాయం కోసం పోరాడుతా..**

**భూ బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వంగ రాజేశ్వర్ రెడ్డి**

**అధికారులు, పోలీసుల విచారణ పైనా అనుమానాలు**

**సోషల్ మీడియాలో విషప్రచారంపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటా..**

**యువ నేత వంగ రాజేశ్వర్ రెడ్డి**



సిద్దిపేట రిపోర్టర్, మే 06 మనం న్యూస్ : సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన గ్యార మల్లేశం సొంత భూమిని కొందరు రాజకీయ నాయకులు, పేరుగాంచిన అధికారులు కలిసి అక్రమంగా కబ్జా చేసి, ఆయన పేరుపై ఉన్న భూమిని వేరే వ్యక్తుల పేర్లకు మార్చిన ఘటనపై వంగ రాజేశ్వర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటన గురించి తెలుసుకున్న వెంటనే ఆయన బాధితుడు గ్యార మల్లేశం కుటుంబాన్ని పరామర్శించి వారికి గుండె ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "సొంతంగా ఉన్న భూమిని అక్రమంగా కబ్జా చేసి, రికార్డులను మార్పులు చేయడం అత్యంత ఘోరమైన అన్యాయం. చట్టాలను తమ చేతుల్లోకి తీసుకుని ఇలాంటి పనులు చేసే నాయకులు, అధికారులు సమాజానికి ప్రమాదం. ఇలాంటి అక్రమాలను ఏ మాత్రం సహించం" అని ఘాటుగా హెచ్చరించారు. ఈ భూకబ్జా ఘటనలో ఎంత పెద్ద రాజకీయ నాయకులైనా, ఎంత ఉన్నత స్థాయి అధికారులైనా ఉన్నా సరే, వారిని బయటపెట్టి చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు నేను వెనక్కి తగ్గను. అవసరమైతే పోలీస్ శాఖ, ఉన్నతాధికారులు, కోర్టులు-ఎక్కడికైనా వెళ్లి బాధితుడికి న్యాయం జరిగేలా చేస్తాను" అని స్పష్టం చేశారు. గ్యార మల్లేశం బోన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న పరిస్థితిలో కూడా కనికరం లేకుండా ఇలాంటి కబ్జాలకు పాల్పడటం చాలా దుర్మార్గమని ఆయన తీవ్రంగా విమర్శించారు. చివరగా,బాధితుడికి న్యాయం జరిగే వరకు నా పోరాటం కొనసాగుతుంది. దోషులు ఎవరైనా సరే తప్పించుకోలేరు" అని హెచ్చరించారు. "భూకబ్జాలకు అడ్డుకట్ట – – దోషులకు కఠిన శిక్ష" పడాలని వంగ రాజేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. గ్యార మల్లేష్ ఆరోగ్య విషయంలో తాను అండగా ఉంటానని అత్యవసరమైతే హైదరాబాద్ లోని కిమ్స్ హాస్పటల్ వైద్యం అందిస్తానని ధైర్యంగా ఉండాలని సూచించారు.గ్రామ యువత, అంజి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంత్‌కు ఎమ్మెల్యే కేఎంఆర్ నివాళి

జహీరాబాద్ మే 6 మనం న్యూస్: జహీరాబాద్ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కలకుంట్ల శ్రీకాంత్ బుధవారం వేకువజామున నిద్రలోనే మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, వార్డు మాజీ కౌన్సిలరు, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ అశోక్ శేరిలు కలిసి అతని నివాసానికి చేరుకొని పార్థివదేహానికి నివాళాలర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, తీవ్ర సంతాపాన్ని తెలిపారు.





# టీవీకే చీఫ్ దళపతి విజయ్‌కి శుభాకాంక్షలు

**తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వనం రమేష్**




సిద్దిపేట రిపోర్టర్, మే 06 మనం న్యూస్ : దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాజీపేట 9వ వార్డులో టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ దళపతి చిత్రపటాన్ని ఆవిష్కరించి. తమిళనాడులో టీవీకె పార్టీ ఘన విజయం సాధించినందుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వనం రమేష్ మాట్లాడుతూ తమిళనాడు తలరాతను మార్చిన మొనగాడు పొగరుబోతుల అంచులను రాలగొట్టిన మగాడు విజయ్ దళపతి అన్నారు. తమిళనాడులో రాజకీయ పార్టీలకు వణుకు పుట్టించిన నేత విజయ్ దళపతి రాజకీయ పార్టీల చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్నాడు. టీ వీ కే పార్టీ అధ్యక్షుడు విజయ్ దళపతి ఒకనాడు తమిళనాడులో డీఎంకేను, చివరికి తన సొంత కొడుకునే ఓడిస్తాడని ఎవరు ఊహించి ఉంటారు? జీవితం విచిత్రమైనది, రాజకీయాలు మరింత విచిత్రమైనవి.అని 9వ వార్డు కౌన్సిలర్ వనం రమేష్ అన్నారు. తెలుగు రాష్ట్రాలలో కూడా తమిళనాడు మాదిరిగా అన్ని సామాజిక వర్గాలకు అన్ని రాజకీయ పార్టీలు సమానమైన అవకాశాలు కల్పించాలని కోరారు. ఈరోజు తమిళనాడులో విజయ్ దళపతి డ్రైవర్ కొడుకు ఎమ్మెల్యే కాగలిగాడు అదేవిధంగా ఒక సామాన్య కుటుంబంకి చెందిన ఆటో డ్రైవర్ కూడా ఎమ్మెల్యే కాగలిగినాడు కానీ తెలుగు రాష్ట్రాలలో విభిన్నమైన రాజకీయ పాత్రలు పోషిస్తారు. వాటిని కూడా తుడిచిపెట్టి అటువంటి సందర్భాలు రావాలని అన్నారు.



## గోవుల అక్రమ రవాణాకు తావులేకుండా జిల్లావ్యాప్తంగా చెక్‌పోస్టుల నిర్వహణ

**చెక్‌పోస్టులను ఎస్పీ పరితోష్ పంకజ్ అకస్మిక తనిఖీ**

సంగారెడ్డి మే 06 మనం న్యూస్ ప్రతినిధి: రాష్ట్ర సరిహద్దులు, ప్రధాన రహదారులు, హైవేలు , అనుమానాస్పద మార్గాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు చేపడుతున్నామని గోవుల అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, చట్టప్రకారం కేసులు నమోదు చేసి న్యాయపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు. ప్రజలకు విజ్ఞప్తి గోవుల అక్రమ రవాణా గురించి ఎలాంటి సమాచారం ఉన్నా సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 కు తెలియజేయాలని సూచించారు. సమాజంలో చట్టం, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు.



## రైతు వారోత్సవాల్లో పాల్గొన్న ఏఎంసి ఛైర్మన్ ఏ.సాయి చరణ్, మున్సిపల్ ఛైర్మన్ యూనుస్

జహీరాబాద్ మే 6 మనం న్యూస్ : జహీరాబాద్ పట్టణంలోని సుభాష్ గంజ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో బుధవారంనాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల యాక్షన్ ప్లాన్, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఏ. సాయిచరణ్, స్థానిక మున్సిపల్ ఛైర్మన్ మొహమ్మద్ యూనుస్, ఏఎంసి వైస్ ఛైర్మన్ తిరుపతిరెడ్డిలు మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు వ్యవసాయ కొనుగోలు కేంద్రాల్లో సరైన గిట్టుబాటు ధర కల్పించి, వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలపై అవగాహన కల్పించి, రైతులను రాజులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. రైతులు చెమటోడ్చి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, వారి సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాలతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని వారు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్లు శేఖర్, మొహమ్మద్ జ్షఫర్, మొహమ్మద్ అఖిల్ అహ్మద్, కిషన్ నాయక్, అంజద్, శంకర్ పాటిల్, మార్కెట్ కమిటీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంత్‌కు ఎస్సీ కార్పోరేషన్ మాజీ ఛైర్మెన్ వై.నరోత్తం నివాళి



జహీరాబాద్ మే 6 మనం న్యూస్: పట్టణ బిఆర్ఎస్ యూత్ నాయకులు కనుకుంట్ల శ్రీకాంత్ నేత బుధవారం మరణించిన విషయం తెలిసి ఎస్సీ కార్పోరేషన్ మాజీ ఛైర్మెన్ వై.నరోత్తం వారి ఇంటికెళ్లి పార్టీవ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. శ్రీకాంత్ అకాల మరణం చాలా బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చేర్మెన్ శేరి అశోక్,గడ్డం జనార్దన్, ఎస్.గోపాల్,పండరీ,రాజ్ కుమార్,శామ్,బి.దిలీప్,కర్దాస్ మనోహర్,ఉల్లిగడ్డ వీర్ శెట్టి,శేఖర్,తదితరులు ఉన్నారు.